పనుల వివరాలు అందజేయాలి

బోథ్, అక్టోబర్ 25: గ్రామ పంచాయతీల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ ఏరియాల్లో చేపట్ట బోయే పనుల వివరాలు అందజేయాలని ఎంపీడీవో జీవన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాల యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీలో కాలనీల్లో చేపట్టబోయే పనుల వివరాలను గ్రామ సభల్లో ఆమోదించడం జరిగిందన్నారు. వాటి వివరాలను వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో అందించాలన్నారు. ఇక్కడి నుంచి వివరాలను జిల్లా పంచాయతీ అధికారికి, అక్కడి నుంచి కమిషనరేట్‌కు పంపాల్సి ఉందన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ..

పట్నాపూర్ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల, నక్కల వాడ, కొత్తపెల్లి, రెండ్లపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రా లను ఎంపీడీవో జీవన్ రెడ్డి తనిఖీ చేశారు. పిల్లల హాజరు శాతం వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ వివరాలు, పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, కేంద్రాలకు వస్తున్న సరు కులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యద ర్శులు మిథున్, ప్రశాంత్ ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

సిల్వర్ మెడల్ సాధించిన జశ్వంత్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

బేల, అక్టోబర్ 25 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని బేల కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వర ప్రసాద్ రావ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కళాశాలలో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన జస్వంత్‌ను అధ్యాపకులు అభి నందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాగర్, పుష్ప, సంజీవ్, బిందు పాల్గొన్నారు.

స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలి

భైంసా, అక్టోబర్ 25: పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ ప్రవీణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడస్తున్నా విద్యారంగంపై కనీసం సమీక్ష చేయ కుండా మంత్రిని కేటాయించకుండా విద్య సమస్యలు పరి ష్కరించడం లేదన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో వర్షిత్, జశ్వంత్, అరుణ్, తదితరులు ఉన్నారు.

28 నుంచి రెండో సెమిస్టర్ పరీక్షలు

భైంసా, అక్టోబర్ 25 : భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28 నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ రెండో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బుచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ పరీక్షలు ఉంటాయని కావున విద్యార్థులు సకాలంలో హాజరై హల్‌టికెట్‌తో పాటు ఐడీ కార్డు తీసు కొని రావాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 738292 9740 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

కుభీర్, అక్టోబర్ 25 : నిగ్వ గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఫ్రీ యానిక్ ఇండియా భైంసా ఏరియా మేనే జర్ శుక్రవారం రైతులకు ఆయిల్ పామ్ సాగు, రాయితీపై అవగాహన కల్పించారు. పంట సాగు ద్వారా వచ్చే లాభా లు, దిగుబడుల వివరాలు, ఎకరాకు యాభై మొక్కలు నాటుకోవాలని సూచించారు. అధికారులు శ్రీనివాస్, ప్రశాంత్, యోగేశ్, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE IN NAME

I Musku shobha mother of 15435044 w HAV/NA Musku Karthik Reddy S/o Musku Linga reddy ,R/o Sunkidi Tehsil ,Talamadugu, Dist-Adilabad, Telangana state.That in army record of my son my name has been wrongly entered musku Shoba Reddy. but my correct name is **MUSKU SHOBHA** Now i am going to correction of my Name in my son's army records as **MUSKU SHOBHA REDDY** instead **MUSKU SHOBHA** objection if any may be conveyed to concerned authority with in 15 days from the date of publication of this notice.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

గంగుల కమలాకర్‌ను పరామర్శించిన జోగు రామన్న

ఎదులాపురం: నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం/ఖానాపూర్, అక్టోబర్ 25: మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి లక్ష్మీనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, ఖానాపూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ కరీంనగర్‌లోని వారి నివాసానికి చేరుకొని గంగుల కమలాకర్‌ను కలిసి పరామర్శించారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

హైడ్రా పేరుతో పేదలకు అన్యాయం

భైంసా, అక్టోబర్ 25 : హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి పేదలకు అన్యాయం చేస్తున్నారని, పేదల ఉసురు కాంగ్రెస్ సర్కార్‌కు తగులుతుందని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డితో కలిసి తాను లంగ్స్ హౌస్ వెళ్లానని బాధితుల కష్టాలు చూస్తే కంట నీరు వచ్చిందన్నారు. మూసి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా హైడ్రా పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి వారికి అన్యాయం చేస్తున్నారన్నారు.

కుమ్రం భీంను ఆదర్శంగా తీసుకోవాలి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్



ఇచ్చోడ: విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 25: కుమ్రం భీంను ప్రతి ఒక్కరూ ఆదర్శం తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం సిరికొండ మండలం రాయిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన కుమ్రం భీం విగ్రహాన్ని ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జోడేఘా ట్‌లో రూ.25 కోట్లతో కుమ్రం భీం మ్యూజియం నిర్మించామ న్నారు. మావనాటే మావరాజ్ కార్యక్రమంలో గిరిజన గ్రామా లను పంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. పార్టీలకు అతీ తంగా కుమ్రం భీంను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనం తరం ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ సభ్యురాలు నీలాదేవి, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి నగేశ్, మాజీ సర్పంచ్ కృష్ణకుమార్, రాయిగూడ హెచ్ఎం ఆత్రం భాస్కర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇమామ్, మాజీ సర్పంచ్ పెంటన్న, కోఆప్షన్ సభ్యులు ఎక్బాల్, మాణిక్ రావ్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలాభివృద్ధికి కృషి

తలమడుగు, అక్టోబర్ 25 : బోథ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. సుంకిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని పిల్లలు కూడా భయంతో చదువుకుంటున్నారని గ్రామస్తులు విన్నవిం చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ దీపావళిలోగా పనులు చేయిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంక టేశ్, కన్వీనర్ కృష్ణ, రమణ, నాయకులు ముచ్చ రేఖ రఘు, వెల్మ శ్రీనివాస్, అభిరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లా, ప్రకాశ్, సుదర్శన్ రెడ్డి, పల్లవి, ఆశన్న యాదవ్, జనార్దన్, రవికాంత్ యాదవ్, లక్ష్మణ్, మహేశ్, మాజీ ఎంపీటీసీ చంటి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి

కుభీర్, అక్టోబర్ 25: ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి చెందిన ఘటన కుభీర్ మండలం సాంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవీందర్ వివరాల ప్రకారం... తానూర్ మండలం ఎల్వత్ గ్రామానికి చెందిన రాజరత్న(22) నాలుగు రోజుల క్రితం కుభీర్ మండలం సాంపల్లి గ్రామంలోని తన పెద్దమ్మ కొత్తిమీర సరోజబాయి ఇంటికి వచ్చాడు. గురువారం సాయంత్రం అన్నయ్య సందీప్‌తో కలిసి చేనుకు సోలార్ పెన్సింగ్ చేసేందుకు గాను కర్రలు తీసుకరావడానికి చెరువు ప్రాంతానికి వెళ్లాడు. అనంతరం రాజరత్న చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాద వశాత్తు నీటిలో మునిగి శుక్రవారం చెరువులో తేలాడు. మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమా చారం అందించారు. మృతదేహాన్ని వెలికితీసి అక్కడే పంచ నామా నిర్వహించి భైంసా ఏరియా దవాఖానకు తరలిం చారు. మృతుడి తండ్రి గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

గుడిహత్నూర్, అక్టోబర్ 25 : గుడిహత్నూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కుమ్రం మహదు(45) గురువారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కుమ్రం మహదు భార్య మూడు సంవత్సరాల నుంచి తల్లిగారి ఇంటి నుంచి రావడం లేదు. కూలీ పని చేసుకొని కుటుం బాన్ని పోషిస్తున్నాడు.మద్యానికి బానిస కావడం, భార్య ఇంట్లో లేక పోవడంతో మనస్తాపానికి గురై గురువారం సాయంత్రం ఆయన ఇంటి పరిసర ప్రాంతంలో పురుగుల మందు తాగాడు. ఈ విషయం గమనించి స్థానికులు వెంటనే జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అదే రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి: ఆరుగురికి స్వల్ప గాయాలు

గుడిహత్నూర్, అక్టోబర్ 25 : గుడిహత్నూర్ మండలం డోంగర్‌గాం గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజా మున జరిగిన రోడ్డు ప్రమాదంలో రాథోడ్ కైలాస్(40) మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఇంద్రవెల్లి మండలం గిన్నెర గ్రామానికి చెందిన రాథోడ్ కైలాస్ గుడి హత్నూర్‌లో ఒకరి వద్ద మూడు రోజుల క్రితం పనిలో చేరారు. శుక్రవారం తెల్లవారుజామున కొల్హారి గ్రామానికి తన బంధువుల ఇంటికి ఆయన వెళ్తుండగా ఇచ్చోడ వైపు వెళ్తున్న బొలేరో వాహనం ఆయనను ఢీ కొనడంతో అక్క డికక్కడే మృతి చెందాడు. బొలేరో వాహనంలో ఉన్న ఆరు గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

కుటుంబ గొడవలతో ఆర్ఎంపీ ఆత్మహత్య

అప్పనూరి ఆనంద్(ఫైల్)

తాంసి, అక్టోబర్ 25: భీంపూర్ మండలం ధనోర గ్రామానికి చెందిన ఆర్ఎంపీగా అప్పనూరి ఆనంద్(35) మావల మండలం బట్టిసావర్గాం శివారులో పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, అమ్మ నాన్న ఉన్నారు. ఆనంద్ ఒక సెల్ఫీ వీడియో తీసి అప్పలనుకున్న వారికి పంపాడు. అది వైరల్ అయింది. వీడియోలో అతడి మాటలు.. మా కుటుంబంలో కొందరు వ్యక్తులు గొడవలు పెట్టారు. భార్య కొన్నాళ్లుగా నన్ను విడిచి పుట్టింటికి వెళ్లింది. పిల్లలు నాకు దూరంగా ఉన్నారు. నన్ను అమ్మన్నాలతో కలిసి ఉండని వ్వడం లేదు. నా మృతి తర్వాత నాకున్న చిన్నపాటి ఆస్తులు నా తమ్ముడికి చెందాలి అంటూ వీడియో ముగిం చాడు. అందిన సమాచారంతో స్థానిక పోలీసులు లొకేషన్ ఆధారంగా బట్టిసావర్గాం ప్రాంతానికి వెళ్లి వెతకడానికి ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఆచూకీ దొరకగా అప్ప టికే అతను విగతజీవిగా పడి ఉన్నాడు. శనివారంలో రిమ్స్‌లో పోస్టుమార్టం తర్వాత పోలీసులు కుటుంబీకులకు మృతదేహం అప్పగిస్తామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పులి అంటూ తప్పుడు ప్రచారం వద్దు

తాంసి(భీంపూర్), అక్టోబర్ 25: భీంపూర్ మండలం నిపాని గ్రామ శివారు పంట చేన్లలో పెద్ద పులులు తిరుగు తున్న పాత వీడియో శుక్రవారం వైరల్ అయింది. దీంతో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది దినమంతా అణు వణువూ గాలించారు. తప్పుడు వీడియో వైరల్ చేస్తే చర్య లు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ఇవి పంపిన కొందరిని పిలిపించి అవగాహన కల్పించారు.

పాయల్ శంకర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

ఎదులాపురం, అక్టోబర్ 25 : ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు తృటి ప్రమాదం తప్పింది. నిజామా బాద్ జిల్లా డిచ్‌పల్లి వద్ద హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వస్తుండగా వెనుక నుంచి ఓ లారీ ఢీకొట్టగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారు వెనుక భాగం దెబ్బతింది. కాగా ఎమ్మెల్యే స్వల్పంగా గాయాలతో బయ టపడ్డారు. ఈ విషయమై కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ మందమర్రి గురుకులం

ఎదులాపురం, అక్టోబర్ 25 : ఆదిలాబాద్‌లోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అండర్-17 విభాగం గురుకులాల క్రీడోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఓవ రాల్ ఛాంపియన్‌షిప్ మందమర్రి గురుకులం కైవసం చేసుకుంది. కబడ్డీలో గన్నరం, ఖోఖోలో మందమర్రి, వాలీబాల్‌లో ఆదిలాబాద్ గురుకులాలు విజేతలుగా నిలి చాయి. వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కె.మౌనిక(గ న్నరం) ఎంపికియ్యారు. ఆదిలాబాద్, జైనథ్, ఆసిఫాబాద్ గురుకులాల ప్రిన్సిపాల్స్ ఉన్నారు.

డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకుడిపై చర్యలకై ఫిర్యాదు

లక్ష్మణచాంద, అక్టోబర్ 25: వడ్యాల్ డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని గురువారం తహసీల్దార్ జానకి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ జానకికి ఎటువంటి సమాచారం అందించలే నందున తాను హాజరుకాలేదని, సెంటర్ నిర్వాహకుడిపై తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు.

ఎల్ఆర్ఎస్ ప్లాట్ల పరిశీలన

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 25 : మండల కేంద్రంలో ఎల్ఆర్ఎస్ ప్లాట్లను శుక్రవారం పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖ అధికారులు పరిశీలించారు. భూమి క్రమబ ద్ధీకరణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ ప్లాట్లను కొలిచి ప్రత్యేక యాప్‌లో వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి రాథోడ్ కైలాస్, కారోబార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ. 2లక్షల విలువైన సామగ్రి దొంగతనం

సోన్, అక్టోబర్ 25: చిట్యాల్ గ్రామ బస్టాండు వద్ద గల దుకాణంలో గురువారం రాత్రి దొంగలు చొరబడి చోరీకి పాల్పడినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ లింబాద్రి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ఆరే రాకేశ్‌కు చెందిన డీజే దు కాణం షటర్ రూమ్స్‌ను పగులగొట్టి అందులో ఉన్న ఆంపై ర్స్‌తో పాటు రెండు క్రాస్ ఓవర్స్‌ను ఎత్తుకెళ్లారు. వీటి విలు వ రూ. 2లక్షల వరకు ఉంటుందని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంటింటికీ వెళ్లి పశుగణన సర్వే చేపట్టాలి

తలమడుగు, అక్టోబర్ 25 : భరంపూర్ గ్రామంలో శుక్రవారం 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ బీ కిషన్ హాజరై మాట్లాడారు. పశుగణన అనేది ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వ్యవసాయదారుల భవిష్యత్‌ను నిర్ణయించేది సర్వే అని అన్నారు. కార్యక్రమంలో మండల సహకార బ్యాంకు చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి, ఎంపీడీవో శేఖర్, పశు వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోవింద్ నాయక్, తలమడుగు పశు వైద్యాధికారి లావణ్య, డాక్టర్ దూద్‌రాం, గోపాల మిత్రులు, గ్రామ పెద్దలు, మాజీ ఎంపీటీసీ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

కుమ్రం భీం విగ్రహావిష్కరణ

కుభీర్, అక్టోబర్ 25: కుభీర్‌లోని బస్టాండ్ వద్ద ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుమ్రం భీం విగ్రహాన్ని శుక్రవారం సంఘం నాయకులు ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి కులస్తులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

గిరిజన గూడెల్లో దండారీ ఉత్సవాలు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 25 : గూడిహత్నూర్ మండలం సోయం గూడ గ్రామానికి చెందిన గుస్సాడీలు ఇంద్రాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంద్రాదేవి ఆలయం నుంచి దండేపల్లి మండలం గుడిరేవు పద్మల్‌పూరి కాకో ఆలయానికి బయలదేరి వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలి పారు. అదేవిధంగా చిత్తబట్ట, వడగాం, డోంగర్‌గాం, సాలేగూడ, దోబిగూడ, గ్రామాల్లో బోగి పూజలు చేసి ప్రారంభించారు. కార్య క్రమంలో ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

తాంసి(భీంపూర్)/దస్తురాబాద్/బోథ్/ఉట్నూర్ రూరల్, అక్టో బర్ 25 : భీంపూర్‌లో దండారీ- గుస్సాడీకి సంబంధించిన వస్తు సామగ్రికి సంప్రదాయ పూజలు చేశారు. తర్వాత దండారీ ఆట ప్రారంభించారు. దస్తురాబాద్ మండలం గొడిసేర్యాల గోండు గూడెం, మున్యాలగోండు గూడెం, రేవోజిపేట, చెన్నూర్, మల్లా పూర్, భూత్కూర్, గొండుగూడెల్లో గ్రామ పటేళ్లు, ఆదివాసులు కుల దేవతలకు, గుస్సాడీ, ఏత్మసూర్ దేవుడికి, వాయిద్యాలకు, నెమలి టోపిలకు ప్రత్యేక పూజలు చేశారు. బోథ్ మండలం అందూర్, మందబొగూడ, జైనూర్ పల్లె, నాగపూర్ గూడెల్లో గ్రామా పటేళ్ల ఇంటి ఎదుట గుస్సాడీ వేషధారణ వస్తువులకు పూజలు నిర్వహించారు. ఉట్నూర్ మండలం మత్తడిగూడ గ్రామంలో గ్రామస్తులు భోగి పూజలు నిర్వహించారు

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో బాధితులకు న్యాయం జరగాలి

ఎదులాపురం, అక్టోబర్ 25 : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో పూర్తిస్థాయిలో విచా రణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ (కమిటీ సభ్యులు) మాట్లాడుతూ ఈ ఏడాదిలో 32 కేసులు నమోదయ్యాయని, అందులో 11 కేసులు పెండిం గ్‌లో ఉన్నాయని, రెండు కేసులు ఫైనల్ రిపోర్ట్‌లో, 19 పెండింగ్ ట్రయల్‌లో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఎస్పీడీవో భగత్ సునీతా కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, పీపీలు రమణా రెడ్డి, నవీన్, డీపీవో శ్రీలత, ఏఎస్‌డబ్ల్యూవోలు నారాయణ రెడ్డి, నర్సింగ్, ఏటీడబ్ల్యూవో నిహారిక, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇచ్చేయండి : హైకోర్టు

బాసర, అక్టోబర్ 25 : ఫీజుల బకాయి ఉన్న కారణంగా బాసర ట్రిపుల్ఐటీ యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పూర్వ విద్యార్థి సామల ఫణికుమార్ హైకోర్టును ఆశ్రయించగా గురువారం ఈ కేసుపై విచారణ జరిగింది. విద్యార్థి తరపున హైకోర్టు అడ్వొకేట్ తక్కూరి చందన వాదించారు. వాదనలు విన్న హైకోర్టు విద్యార్థికి సంబంధించి ఫీజును ప్రభుత్వమే భరిస్తుందని, ప్రభుత్వం విద్యాసంస్థలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపిందని, దీనికి విద్యార్థిని ఇబ్బంది పెట్టడం సరికాదని తెలిపింది. వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్లన్నీ సోమవారం వరకు విద్యార్థికి అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇచ్చిన విషయాన్ని మంగళవారం కోర్టుకు తెలుపాలని పేర్కొన్నది. దీంతో విద్యార్థి ఫణికుమార్ ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఈ విషయమై ట్రిపుల్ఐటీ వీసీ, స్పెషల్ ఆఫీసర్, తెలంగాణ హైయ్యర్ ఎడ్యూకేషన్ అధికారులను కూడా కలిశానని, కానీ వారు పట్టించుకోకుండా హేలన చేశారని, ఫీజు కట్టాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. తన తరపున ఉచితంగా న్యాయ సహాయం చేసిన హైకోర్టు అడ్వొకేట్ తక్కూరి చందనకు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్షలు జరిపిన తర్వాత వాటి నాణ్యత వివరాలు ప్రకటించాలి

ఎదులాపురం, అక్టోబర్ 25 : హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి ఆహార పదార్థాల నమూనాలు సేకరించి పరీక్షలు జరిపిన తర్వాతనే వాటి నాణ్యత వివరాలను ప్రకటించాలని, నాణ్యత పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సంతోష్ అన్నారు. ఆదిలాబా ద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ హోటల్, రెస్టారెంట్ యజమానులతో కలిసి ఆయన మాట్లాడారు. పూర్తిస్థాయిలో పరీక్షలు జరప కుండా ఫుడ్ సెఫ్టీ అధికారులు నాణ్యతను నిర్ధారించడంతో హోటల్ యజమా నులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో చందు, మహేందర్, ఇర్ఫాన్, యాకూబ్, వినిత్ పాల్గొన్నారు.

అధిష్టానం కార్యకర్తలకు పట్టించుకోవడం లేదు

భైంసా, అక్టోబర్ 25 : పార్టీ అధిష్టానం కాంగ్రెస్ కార్యకర్తలకు పట్టించుకో వడం లేదని పార్టీ కోసం పని చేసిన వారిని కాదని రాష్ట్ర ప్రభుత్వం ఇతరులకు ఏఎంసీ పాలక వర్గాల్లో ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని పలువురు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం భైంసాలోని కమల జిన్నింగ్ ప్లాక్ష రీలో వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నారాయణ రావు పటేల్‌ను అడగకుండా భైంసా ఏఎంసీ పాలక వర్గాన్ని ఏక పక్షంగా ఎన్నుకున్నారని ఆరోపించారు. కుభీర్ ఏఎంసీ ఎస్సీ రిజర్వుడైన ఇప్ప టికీ పాలక వర్గాన్ని ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు. దళితులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. పార్టీ కోసం కష్టపడిన తమలాంటి వారికి కాదని ఇతరులకు పదవులు కట్టబెడితే తమ బలమెమిటో మాపిస్తామని హెచ్చ రించారు. సమావేశంలో నాయకులు శంకర్ చంద్రే, రాంచందర్ రెడ్డి, ప్రేంనాథ్ రెడ్డి, ముత్యం రెడ్డి, చంద్రకాంత్, భోజరాం, రమేశ్ పాల్గొన్నారు.

సీపీఎం మహా సభలు

ఎదులాపురం, అక్టోబర్ 25: ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో రాజ్యాంగంలోని సమాఖ్య వ్యవస్థకు భిన్నంగా అడుగులు వేస్తోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకటరాములు అన్నారు. సీపీఎం మహాసభలను శుక్రవారం ఆది లాబాద్ గ్రామీణ మండలం య